ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 07.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీసీ రిజర్వేషన్లలో మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, తమ ప్రభుత్వం పంపిన బిల్లులో మత ప్రస్తావన లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ నేతలు ఇప్పుడు మాట మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల పింఛన్లు రద్దు చేసిందని బీఆర్ఎస్ శాసనసభ్యుడు హరీశ్ రావు ఆరోపించారు.
4. రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది.

**CM**

రాష్ట్ర మంత్రివర్గం మొత్తం ఢిల్లీలో రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఢిల్లీలో విలేకరుల

సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... రాష్ట్రపతి అపాయింట్మెంట్ దొరకకపోవటం దురదృష్టకరమని , శోచనీయమనీ పేర్కొన్నారు. బలహీనవర్గాల హక్కులకు BJP అడ్డుపడుతోందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తున్నారంటూ బీజేపీ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ముఖ్యమంత్రి ఆరోపించారు. తమ ప్రభుత్వం పంపిన బిల్లులో మత ప్రస్తావన లేదన్నారు. కేంద్ర మంత్రులు చట్టాన్ని చదవాలనీ, రాజకీయాలకతీతంగా మాట్లాడాలనీ అన్నారు. మతాల ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగంలోనే లేవనీ , అలాంటి రిజర్వేషన్లను తమ ప్రభుత్వం ప్రతిపాదించలేదనీ స్పష్టం చేశారు. బీజేపీ , బీఆరెస్ లను బీసీ వ్యతిరేకులుగా తెలంగాణ సమాజం భావిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**బైట్ ... రేవంత్ రెడ్డి**

----MSL

**పొన్నం ప్రభాకర్ – బీసీ రిజర్వేషన్లు**

అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ నేతలు ఇప్పుడు మాట మార్చారని బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. స్వాతంత్రానికి ముందు నుంచే దూదేకుల లాంటి కులాలు బీసీల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ల అంశం కేంద్రం పరిధిలో లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లిఖిత పూర్వకంగా రాసివ్వగలరా అని ప్రశ్నించారు. తెలంగాణ చట్ట సభల్లో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

డెస్క్

**జాతీయ చేనేత దినోత్సవం**

జాతీయ చేనేత దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్, పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్‌ను చేనేత , జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, చేనేత రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 33 మంది చేనేతకారులు, కార్మికులు, డిజైనర్లకు, కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను ప్రదానం చేశారు. ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేసిన చేనేత స్టాళ్లను , చేనేత ఉత్పత్తులను మంత్రి పరిశీలించారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 17 వరకు కొనసాగుతుంది.

డెస్క్

**చేనేత దినోత్సవం - జిల్లాలు**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ జాతీయ చేనేత దినోత్సవాలను నిర్వహించారు. పలు చోట్ల ర్యాలీలు , ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. సిద్దిపేట జిల్లాలో నేత కార్మికులు, మహిళల ఆర్థిక సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తానని కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సంగారెడ్డి , కరీంనగర్ జిల్లాల్లో జౌళిశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేనేత వస్త్రాల వల్ల ఆరోగ్యంతో పాటు, ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు.

**సౌండ్ బైట్: విజయేంద్ర బోయి**

గద్వాల జిల్లా కేంద్రంలో మగ్గాలతో చీరలు నేసే కుటుంబాలు 1 ,500 లకు పైగా ఉన్నాయి. చేనేత కార్మికుడు కర్లీ జయరాం గద్వాల జిల్లా పట్టు చీరల ప్రత్యేకతను ఆకాశవాణికి వివరించారు.

**సౌండ్ బైట్: కర్లీ జయరాం, చేనేత కార్మికుడు**

పిటిసి, జోగులాంబ గద్వాల, ములుగు, సంగారెడ్డి, కరీంనగర్

**చేనేత – బీజేపీ అధ్యక్షుడు**

తెలంగాణ చేనేతకు కేంద్రం పెద్ద పీట వేస్తోందని , ముద్రా రుణాలు , చేనేత బీమా పథకాలు అందిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... మగ్గాలు , పవర్‌లూమ్ రంగాల్లో ఉన్న సమస్యలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందన్నారు.

**యాదాద్రి భువనగిరి**

**ములుగు – సీజనల్ వ్యాధులు**

సీజనల్ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలును పరిశీలించడానికి ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ , కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ అమర్

సింగ్ ఈరోజు ములుగు జిల్లాలో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.

**PTC, Mulugu**

**రెసిడెన్షియల్ పాఠశాలలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు , కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆన్లైన్ క్లాసులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రారంభించారు.

**రాజన్న సిరిసిల్ల**

**బ్రేక్**

**BRS**

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలను ముమ్మాటికీ తప్పు దోవ పట్టించిందని BRS కార్యనిర్వాహక అధ్యక్షులు K తారక రామారావు అన్నారు. హైదరాబాద్ లో పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ , అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మాట మారుస్తోందని ఆరోపించారు.

**----MSL**

**హరీశ్ రావు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తోందని చెరువుల పునరుద్ధరణను విస్మరిస్తోందని మాజీ మంత్రి , బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు విమర్శించారు. ఈరోజు మెదక్ జిల్లా నర్సాపూర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో హరీష్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ... కె.చంద్రశేఖర రావు హయాంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2 లక్షల పింఛన్లు రద్దు చేసిందని విమర్శించారు.

**పిటిసి, మెదక్**

**తల్లిపాల వారోత్సవాలు**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి ఈరోజు వరకు తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. వనపర్తి జిల్లా పరిధిలోని మూడు ప్రాజెక్టులలో 589 అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని వనపర్తి సి.డి.పి.ఓ షాజీరా బేగం అన్నారు.

**సౌండ్ బైట్: షాజీరా బేగం, వనపర్తి సి.డి.పి.ఓ**

తల్లిపాలలో ఉన్న పోషకాలు పసిపిల్లల్ని అనారోగ్యాల నుంచి రక్షిస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామ అంగన్వాడి టీచర్ హసీనా చెప్పారు.

**బైట్: హసీనా, అంగన్వాడీ టీచర్**

తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా జగిత్యాల జిల్లా , మెట్ పల్లి CDPO మణమ్మ ఆకాశవాణితో మాట్లాడుతూ... తల్లిపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని అన్నారు.

**బైట్: సీడీపీవో రమణమ్మ**

జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వనపర్తి

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే నాలుగు రోజుల పాటు ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం అంచనా వేసింది. అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాగల 24 గంటల్లో నల్గొండ , యాదాద్రి భువనగిరి , నాగర్ కర్నూల్ , వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలియజేసింది.

**పీఎస్**

**సైబర్ మోసాలు**

సైబర్ మోసాలు నివారించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని , ఈ మోసాల పట్ల సమాజంలో చైతన్యం పెంపొందించాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ డీఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు.

**నల్లగొండ, పీటీసీ**